క్లుప్తంగా

పుస్తక పఠనంతోనే జ్ఞానసిద్ధి



ప్రబోధానంద రచనలపై ప్రచారం చేస్తున్న సభ్యులు

కుప్పం రూరల్: పుస్తక పఠనంతోనే జ్ఞానం సాధ్యమని ప్రబోధానంద సేవా సమితి కుప్పం, శివరామపురం ప్రతినిధులు అన్నారు. ప్రబోధానంద స్వామిజీ రచించిన పుస్తకాలపై ఆదివారం రామకుప్పం మండలం చిన్నబల్దారు, సాకలకుప్పం, పెద్దబల్దారు, దేశినాయనపల్లె ప్రచారం చేశారు. భగవద్గీత కులమతాలకు అతీతంగా పఠనం చేయవచ్చారు. కార్యక్రమంలో కృష్ణ, కృష్ణమూర్తి, ప్రకాశ్, దేవరాజు, చందు, పార్థసారథి, బాలాజీ, దివాకర్, ఇందిర, తిమ్మక్క, కళ్యాణి, విమల, రాణి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలే బలం



విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేస్తున్న సీఐ

పలమనేరు: చదువుల్లో రాణిస్తున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహాలే పెద్ద బలమని పలమనేరు సీఐ నరసింహరాజు అన్నారు. పట్టణంలోని ప్రాఫిట్ షూ కంపెనీ ఏటా పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇచ్చే ప్రోత్సాహకాలను ఆదివారం అందచేసింది. మాడి గురుకుల పాఠశాలకు చెందిన సుమశ్రీతోపాటు పలువురికీ ప్రశంసాపత్రాలు, షీల్డులను సీఐ చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు కంపెనీలు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లోకేష్ రెడ్డి, ఏరియా మేనేజర్ మనోహర్, స్థానిక మేనేజర్ సుబ్రమణ్యం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు యువత పోరు



పూజిత రెడ్డి

రొంపిచెర్ల: యువత పోరును విద్యార్థులు, నిరుద్యోగులు విజయవంతం చేయాలని పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షురాలు పూజిత రెడ్డి అన్నారు. ఆమె ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. యువతకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద చేయతలపెట్టిన ధర్నా కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగ యువత హాజరై జయప్రదం చేయాలని కోరారు.


వైభవంగా ద్రౌపదీ కల్యాణం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

పూతలపట్టు(యాదమరి): పూతలపట్టు మండలంలోని పోటుకనుమలో నిర్వహిస్తున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ద్రౌపది కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. పాండవులు, ద్రౌపది అమ్మవారి మూల విరాట్లకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి కల్యాణోత్సవానికి ముస్తాబు చేశారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, భక్తజన సందడి నడుమ కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి శ్రీ వేంకటేశ్వర నాటక కళామండలి కళాకారులు ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది.

మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

చిత్తూరు కార్పొరేషన్: మంగసముద్రం హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఆ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పైకాలనీ, కింద కాలనీలకు పొట్టి శ్రీరాములు కాలనీగా నామకరణం చేయాలన్నారు. గత 42 ఏళ్లుగా ఈ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేవన్నారు. ఇళ్ల పక్కనే మురుగునీరు ప్రవహిస్తోందన్నారు. దుర్వాసన, దోమలతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా ఉందని చెప్పారు. లెనిన్‌నగర్, హౌసింగ్ కాలనీల్లో పూర్తిగా మురుగు చేరిన ప్రాంతం అధ్వానంగా తయారైందన్నారు. రోడ్లు లేకపోవడంతో వర్షపు నీరు ఒకచోట చేరి దోమల ఆవాసంగా మారిందని తెలిపారు. సమస్యలపై ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని నాయకులు మణి, రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్ర, లతారెడ్డి, సుజాత, హేమలత, చిట్టిబాబు పాల్గొన్నారు.

బతుకు బండికి వెలుగునిచ్చె..!

- వికలాంగులకు రూ.4.50లక్షల విలువ చేసే ఎలక్ట్రికల్ ట్రై బైక్స్ పంపిణీ
- ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో ముగ్గురికి చేయూత



ఎలక్ట్రికల్ ట్రై బైక్స్‌ను అందజేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు(చౌడేపల్లె): చచ్చుపడిన కాళ్ల మూలాన ఆ ముగ్గురూ నడవలేరు. అయినా కుటుంబానికి వారే ఆధారం. అవస్థల నడుమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాము పడుతున్న ఇక్కట్లను ఇటీవల ఎంపీ పీవీ.మిథున్‌రెడ్డి పర్యటనలో కలిసి నివేదించారు. తమకు ట్రై సైకిళ్లు ఇప్పించాలని కోరారు. ఎంపీ వారి సమస్యపై స్పందించారు. ట్రై సైకిళ్లు కాదు..ఏకంగా మూడు చక్రాల ఎలక్ట్రికల్ స్కూటర్లను తీసిస్తానని మాటిచ్చారు. ఒక్కొక్కరికి 1,50,000 రూపాయల విలువ చేసే ఎలక్ట్రికల్ బైక్స్‌ను రూ.4.50లక్షలకు కొనుగోలు చేశారు. ఆదివారం పుంగనూరు మున్సిపల్ కార్యాలయంలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పుంగనూరుకు చెందిన మహబూబ్ షరీఫ్, సదుం మండలానికి చెందిన నాగార్జున, రొంపిచెర్ల మండలానికి చెందిన పి. రమణకు ఎమ్మెల్యే ఈ బైక్‌లను అందజేశారు. ఇవి తమ జీవితానికి ఎంతో ఆధారపడుతాయని, తమ జీవితంలో కొత్త వెలుగులు నింపారని ఎంపీ, ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. జీవితాంతం పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, మున్సిపల్ మాజీ చైర్మన్ కొండవీటి నాగభూషణం, నాయకులు ఫక్రుద్దీన్ షరీఫ్, అమ్ము, రాజేష్, హేమంత్, అమ్ముకుట్టి తదితరులు పాల్గొన్నారు.

'యువతపోరు' విజయవంతం చేద్దాం



యువతపోరు పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు

మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపు

పలమనేరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు, 20లక్షల ఉద్యోగాలను ఇవ్వకుండా మోసం చేసినందుకు నిరసనగా పలమనేరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో సోమవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న 'యువత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలమనేరు మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ కో–ఆర్డినేటర్ వెంకటేగౌడ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద యువతపోరు పోస్టర్లను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్న ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం ఇప్పటివరకూ నెరవేర్చిన పాపానపోలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కూడా కల్పించలేదన్నారు. లక్షలు వ్యయం చేసి చదువులు పూర్తి చేసిన యువత నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నా నారా లోకేష్ ప్రకటించిన జాబ్ క్యాలెండర్ జాడే లేదన్నారు.

కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ హేమంత్‌కుమార్‌రెడ్డి, మురళీకృష్ణ, జాఫర్, చెంగారెడ్డి, కిశోర్, శ్యామ్, ప్రహ్లాద, సుబ్బు, పలువురు యూత్, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

రాలుతున్న మామిడి ఆశలు



పక్వానికివచ్చి నేల రాలుతున్న మామిడి కాయలు

–కన్నీటి పర్యంతమవుతున్న రైతులు

పులిచెర్ల(కల్లూరు): అదునుకు కాయలు పక్వానికి వచ్చినా మామిడిని రైతులు అమ్ముకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఎన్నడూ లేనిధంగా తోతాపురి కాయల ధర దారుణంగా పడిపోయింది. ఫ్యాక్టరీల్లో టోకెన్లు లభించక, ట్రాక్టర్ల లోడుతో వెళ్లిన రైతులు పడిగాపులు కాస్తున్నారు. మరోవైపు ధర పతనం, కూలీ కూడా గిట్టుబాటు కాని పరిస్థితుల్లో మామిడి రైతులను కాయలు కోయక వదిలేస్తున్నారు. దీంతో పక్వానికి వచ్చిన కాయలు చెట్ల నుంచి రాలి నేలపాలవుతున్నాయి. వారం, పది రోజులు రేటు ఇలాగే ఉంటే పంట మొత్తం నేలపాలయ్యే పరిస్థితి ఉందని రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారు. కొన్నేళ్ల కాలంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ తాము ఎదుర్కోలేదని రైతులు నిర్వేదంగా చెప్పారు.

● ఆశీస్సులు.. భరోసా



నూతన వధూవరులతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీ రెడ్డెప్ప తదితరులు

చౌడేపల్లె: మండలంలోని తిరుమణపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు శివశేఖర్ కుమార్తె శాంభవి, అరుణ్‌కుమార్ నవ వధూవరులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం తిరుమణపల్లెకు పెద్దిరెడ్డి, చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. దామోదరరాజు పార్టీ నేతలతో కలిసి వెళ్లారు. వధూవరులను ఆశీర్వదించారు.

ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా..

పార్టీ నాయకులు, కార్యకర్తల కష్ట సుఖాలపై ఆరా తీశారు. ప్రతిపక్షంలో ఉన్నామని నియోజకవర్గంలో కొన్ని చోట్ల కూటమి నాయకులు చేస్తున్న దాష్టీకాలకు మూల్యం చెల్లించుకోక తప్పదని, ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణరెడ్డి, మాజీ ఎంపీపీలు అంజిబాబు, రుక్మిణమ్మ, యూత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్‌భరత్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రవిచంద్రారెడ్డి, పద్మనాభరెడ్డి,రమేష్‌బాబు, వెంకటరమణ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ద్వారకనాథ రెడ్డి

సదుం: మండలంలోని జాండ్రపేటకు చెందిన రిటైర్డ్ టీచర్ కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన స్వగృహంలో ఆదివారం దశదిన కార్యక్రమాలు జరిగాయి. దీనికి ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డెప్ప, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, భాస్కర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, మనోహర్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, ఇందాద్, ఎల్లారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతరలు సాంప్రదాయాలకు ప్రతీకలు

పలమనేరు: గ్రామాల్లో జరిగే జాతరలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మండలంలోని కరిడిమొడుగు పంచాయతీ సంబార్‌పూర్‌లో ఆదివారం జరిగిన గంగజాతరలో ఆయన మండల నాయకులతో హాజరయ్యారు.న ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు సుఃఖసంతోషాలతో జీవించాలని, రైతుల వ్యవసాయోత్పత్తులకు మంచి ధర పలకాలని ప్రార్థించినట్టు చెప్పారు.మండలంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అమ్మవారి జాతరలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ

వరసిద్ధునికి విరాళాలు



విరాళం అందజేస్తున్న దాతలు

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన అన్నదానం, గోసంరక్షణ ట్రస్టుకు ఆదివారం ఇద్దరు విరాళాలు ఇచ్చారు. తిరుపతికి చెందిన మురుగన్ బోర్‌వెల్స్ బోస్ నాయుడు గోసంరక్షణకు రూ.ఒక లక్ష, నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.50వేలు, నెల్లూరు జిల్లాకు చెందిన సుశీల నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.ఒక లక్ష విరాళంగా సమర్పించారు. ఆలయ అధికారులు దాతలకు స్వామి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు.

పలమనేరు బాలాజీకి సడ్లపల్లి సాహితీ పురస్కారం



సడ్లపల్లి సాహితీ పురస్కారం అందుకుంటున్న పలమనేరు బాలాజి దంపతులు

పలమనేరు: స్థానిక కవి, విమర్శకుడు పలమనేరు బాలాజీ రాసిన ఏకలవ్య కాలనీ కథా సంపుటికి సడ్లపల్లి సాహిత్య పురస్కారం వరించింది. హిందూపురానికి చెందిన సడ్లపల్లి సాహిత్య సంస్థ నిర్వాహకులు సడ్లపల్లి చిదంబర రెడ్డి చేతుల మీదుగా ఆదివారం అక్కడి తపన సాహిత్య వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పలమనేరు బాలాజి ఈ పురస్కారాన్ని స్వీకరించారు. పలువురు కవులు, రచయితలు మాట్లాడారు. ఎరుకల జీవితాలు, వారి గుండె చప్పుళ్లను, కన్నీటిని, ఆత్మగౌరవ పోరాటాలను ఏకలవ్య కాలనీలో కళ్లకు కట్టినట్టు ప్రపంచానికి చూపించారని కితాబిచ్చారు. ఎరుకల జీవితాలను ఇతివృత్తంగా తీసుకుని సృజించిన ఘనత బాలాజీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో శశికళ, శాంతినారాయణ, స్వర్ణకిశారి, ఈశ్వర్ రెడ్డి, ప్రగతి, చాంద్‌బాషా, కై మలి, గండికోట వారిజ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కమిటీల నియామకం

పుంగనూరు(చౌడేపల్లె): పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయడం కోసం వైఎస్సార్ సీపీ కమిటీలను నియమించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం ఆదివారం కమిటీల సభ్యులను నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేసింది.

పుంగనూరు మండల కమిటీ సభ్యుల వివరాలు

మండల ఉపాధ్యక్షులు బి.పాపిరెడ్డి యాదవ్, వేమన్న, జనరల్ సెక్రటరీగా జె.శ్రీరాములురెడ్డి, వీ. వెంకటరెడ్డి, గిడ్డప్ప, బీ.శంకర్ నాయక్, సెక్రటరీగా టీసీ.రమణకృష్ణ, సీ.శంకర, బీ.ముని వెంకట్రమణ, ఎం.అగస్తిరెడ్డి, ఎం.గిరిధర్ కుమార్ నియమితులయ్యారు. అలాగే సభ్యులుగా సీ.బాబు, జీ.రాజశేఖర్‌రెడ్డి, బీ.హేమాద్రి, ఎం.నరసింహులు, ఏ.నారాయణ, రామకృష్ణ, పీ.వెంకటరెడ్డి, సీ. రమణ, బీ.నారాయణస్వామి నాయక్, ఎం.నాగరాజ నాయక్, టీ.రమణ, ఎస్.సుధాకర్, నారాయణరెడ్డి, టీ.రెడ్డప్ప, ఆర్.ప్రశాంత్ రెడ్డి, కే.సుబ్రమణ్యం, సీ.గంగిరెడ్డి, డి.వెంకటరెడ్డి, జగన్నాథ రెడ్డి, వై.రఘునాథరెడ్డి, ఏ.కెంచప్ప, ఏ.కృష్ణమూర్తిరావు, గోపాల్‌రెడ్డి, జే.జనగప్ప, జీ. కృష్ణప్ప, పీ.చిన్న నరసింహులు, ఏ.రామ్మోహన్‌రెడ్డి, సీ.కృష్ణారెడ్డి, పీ.సోముశేఖర్ రెడ్డి, టీ. శ్రీనివాసులు, కే.మునిరత్నం, రవినాయక్, వీ.శ్రీనివాసులు, సీ.అశోక్‌రెడ్డి, సీఆర్.రమణారెడ్డి నియమితులయ్యారు.

పుంగనూరు మున్సిపాలిటీలో..

మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా రమణ, ఎంఎం.ఆనంద, జనరల్ సెక్రటరీగా ఎస్వీ కృష్ణా రెడ్డి, పీ.అఖిల్ రాయల్, అజీజ్, మురళి, సెక్రటరీగా ఎస్.ఇర్ఫాన్, రామకృష్ణ, గోవర్ధన్, గోపి, రాజ్ గోపాల్ నియమితులయ్యారు. మెంబర్లుగా యూనస్, శ్రావణ్ రాజు, సయ్యద్, మహమ్మద్ అలి, ఎం.రవితేజ, అస్లాం, హుస్సేన్ సాబ్, ప్రశాంత్, పీ.జాకీర్, దావూద్, ఎస్.రెహమాన్, నౌషాద్, కే.ముజీద్దీన్, కిషోర్, రాజ, జగదీష్, వీ.శ్రీనివాసులు, ఖాజా, సీ.మురళి, కృష్ణంరాజు, శ్రీనివాసులు, ఎస్. సనావుల్లా, షాబాజ్, నజీర్, పీ.రియాజ్ అహమ్మద్, పీ.రామకృష్ణ, హఫీజ్, ఖాదర్‌వల్లి, రాజ్‌కుమార్, జలీల్, శంకర, సుధను నియమించారు.

చౌడేపల్లె మండల కమిటీ..

మండల కమిటీ ఉపాధ్యక్షులుగా కొండపల్లి రమణ, ఏ.వెంకటరమణ, టీ.అమరనాథ్, జనరల్ సెక్రటరీగా ఠాణా నాగరాజ, ఎం.రమేష్, వీ.హరీష్, ట్రెజరర్‌గా డి.విజయ్‌కుమార్, సెక్రటరీగా కే. యశ్వంత్‌రాజు, ఎస్.రాజారెడ్డి, ఎస్.అల్తాఫ్, యూ.గిరి, ఎస్.మంజునాథ్‌రెడ్డి, మెంబర్లుగా వై.మునికృష్ణంనాయుడు, వీ.గిరినాథ్‌రెడ్డి, డీ.వశీం అక్రం, ఆర్.శంకర్‌రెడ్డి, ఎన్.భాస్కర్ బాబు, ఎస్. నరసింహులు, కే.రెడ్డిరాజు, టీ.శివశంకర, పీ.శ్రీనివాసులు, జీ.రమేష్, ఆర్.చిన్నరెడ్డెప్ప రెడ్డి, ఎం. ఓబుల్‌రెడ్డి, జీ.మునిరాజు, వీ.విజయ్ కుమార్, ఏ.అమర నారాయణ, ఐ.శేషు, కే.మల్లికార్జున, ఆర్. గంగాధర్, ఏ.యోగానంద, ఎస్.జగదీశ్, జీ.వెంకటరమణను నియమించారు.

సదుం: వైఎస్సార్ సీపీ మండల కమిటీని నియమిస్తూ కేంద్ర కార్యాలయం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యక్షులుగా మురళీ మోహన్ నాయుడు, శ్రీధర్ రాజు, జనరల్ సెక్రటరీలుగా సురేంద్రరెడ్డి, రామకొండారెడ్డి, మల్లికార్జున, నాగభూషణ రెడ్డి, కార్యదర్శులుగా సుబ్రమణ్యం, పద్మనాభరెడ్డి, శివాజీ, సభ్యులుగా కాంతిశేఖర్ రెడ్డి, సుధాకర్, రమేష్, రాజారెడ్డి, శ్రీరాములు, ఎల్లారెడ్డి, వాసు, మునిరెడ్డి, చిన్నరమణ, సురేంద్ర, దేవేంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, హరిబాబు, వీ. రవికుమార్ నాయుడు, వై.రవికుమార్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, మనోహర్ రెడ్డిని నియమించారు.

సోమలలో..

వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ నాయుడు, వెంకటరమణ, జనరల్ సెక్రటరీలుగా రవీంద్ర రెడ్డి, మునిరత్నం, రఘునాథ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కార్యదర్శులుగా పోకల హరినాథ్, శంకరయ్య, బాలాజి, చెన్నరాయప్ప, రాజగోపాల్, రంగనాయకులు, మనోహర్ రాజు, సభ్యులుగా మునుస్వామి, రామరాజు, మధుసూదన్, దేవరాజులు, కుమార్, నాగరాజు, లక్ష్మీపతి రెడ్డి, శివప్రసాద్, గండికోట రాజును నియమించారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండల వైఎస్సార్‌సీపీ కమిటీని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడి ఆదేశాల మేరకు నియమించినట్లు ఆదివారం కేంద్ర పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. అధ్యక్షుడిగా కరీముల్లా, ఉపాధ్యక్షుడుగా ఓ.సిద్ధరామిరెడ్డి, జి.వెంకటనాగులు, ప్రధాన కార్యదర్శులుగా వి.రామనారాయణ రెడ్డి, ఎం.హరినాధరెడ్డి, టి.వి జయశేఖర్, జె.రామకృష్ణ నాయుడు, ఎస్.రాజాసాహెబ్, ఎం.ఉమాపతి, పి.చంద్రారెడ్డి, ఎస్.గురునాధ, బి.రెడ్డెప్ప రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎన్.కరుణాకర్, ఎస్.ఇర్షాద్, జె.అమరనాధ రెడ్డి, కె.హేమంత్, జి.ఆనంద్, డి.ఈశ్వర్, కె.నీరజాక్షులు నాయుడు, ఎం.హిమయత్ బేగ్, ఎ.అల్లాబక్ష్, ఇ.హరిబాబు, ఎం.రామచంద్ర, సి.వెంకటేష్, పి.కృష్ణారెడ్డి, డి.మధుసూతన్‌రెడ్డి, వి.వెంకటరమణలను నియమించారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండల వైఎస్సార్‌సీపీ కమిటీని పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా పి.మునీర్‌ఖాన్, జి.శివకుమార్, జనరల్ సెక్రటరీలుగా ఎంఏ కలాం, ఏ.దామోదరరెడ్డి, ఇ.మునస్వామి, ఇ.మునిరత్నం, సెక్రటరీలుగా బి.వి జయకుమార్, జి.మధుసూదన్‌రెడ్డి, ఎస్.ఖాదర్‌వల్లీ, జె.గంగిరెడ్డి, పి.మునిరామయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా వి.సహదేవరెడ్డి, కె.రమణయ్య, దుర్గం రాజన్న, శంకర్, నాగయ్య, కె.కృష్ణమూర్తి, పోశం రామ్మూర్తిరెడ్డి, డి.లోకనాధం, ఎం.శివారెడ్డి, సి.రాజబాబు, ఎం.క్రిష్ణమూర్తి, ఏ.నాగమోహన్‌నాయుడు, జి.రాంకుమార్‌రెడ్డి, టి.త్యాగరాజ నాయుడు, రామ్మూర్తిరెడ్డి, బి.రాజమూర్తి, ఎం.శంకరయ్యలను నియమించారు

పలమనేరు మున్సిపాలిటీలో..

పలమనేరు: మున్సిపల్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఫయాజ్, క్యూడీఎస్ రాజేష్, ప్రధాన కార్యదర్శులుగా హేమంత్, నవీన్, మూర్తి, మొహిద్దీన్, కార్యదర్శులుగా సతీష్, నౌజియా, మురళీరెడ్డి, సుందరేష్, మొహమద్ అలి, కార్యనిర్వాహక సభ్యులుగా సయ్యద్‌బాషా, బాబు, నౌషాద్, ముజామిల్, గోవిందు, దాము, మహ్మద్, విజయ్, చంద్ర, అష్రఫ్, షావలి, షామీర్, కుప్పరాజు పటేల్‌షాబ్, ఆషీం, ఈశ్వర్‌రెడ్డి, మాధవరెడ్డి, హనుమంతు, చిట్టిబాబు, రాధాక్రిష్ణం మధురెడ్డి, రాజేష్, క్రిష్ణప్ప, పురుషోత్తం, సయ్యద్ ఖాదర్‌వలి, లోకేష్, ముజీబ్, రాజ్‌కుమార్, బాబు, టీకే జగదీష్ ,భరత్, మునిరత్నం నాయుడు, ఖాదర్, మురుగ, వెంకటరమణ ఉన్నారు.

పలమనేరు మండల కమిటీలో....

పలమనేరు మండల వైఎస్సార్‌సీపీ నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా రాజారెడ్డి, వీరభద్ర, ప్రధాన కార్యదర్శులుగా భానుప్రకాష్, కొండారెడ్డి, శ్రీనివాసులు, వాసు, కార్యదర్శులుగా జీవరత్నం రెడ్డి, మునిరత్నం నాయుడు, హరిక్రిష్ణ , రమేష్, శంకర్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా ద్వారకనాథ్‌రెడ్డి, వీరాస్వామి, ఆనంద్, అమరనాథ్ నాయుడు, గిరి భాస్కర్, పెరుమాళ్, కిరణ్ నియమితులయ్యారు.

మండల కన్వీనర్‌గా బాగారెడ్డి

పెద్దపంజాణి: మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులుగా బాగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉమాభాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అమరనాథ్ రెడ్డి, రవి, అమర, అలీమ్ బాషా, కార్యదర్శులుగా క్రిష్ణారెడ్డి, భాస్కర్, క్రిష్ణప్ప, సురేష్, సతీష్ రెడ్డి, మరో 42 మందిని కార్యవర్గ సభ్యులుగా పార్టీ అధిష్ఠానం నియమించింది.

మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా కేశవులు

బైరెడ్డిపల్లె: మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా ఆర్.కేశవులు, ఉపాధ్యక్షులుగా కే.కార్తిక్, ఆర్. గిరిప్రసాద్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా జయపాల్‌రెడ్డి, చంద్రశేఖర్(బాబు), ప్రభాకర్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, సెక్రటరీలుగా మునేగౌడు, బాలాజి, సుబ్రమణ్యం, ప్రభాకర్‌గౌడు, రఘురామిరెడ్డి నియమితులయ్యారు. సభ్యులుగా శేఖర్, మేఘనాథరెడ్డి, కుమార్, బాలక్రిష్ణ, వేణు, ఇమ్రాన్, సర్దార్, మురళి, ధర్మతేజ తదితరులను నియమించారు.

భక్తులతో బోయకొండ కిటకిట



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

చౌడేపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు అమ్మవారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మొక్కులు ఫలించిన భక్తులు అమ్మవారికి దీపాలు వెలిగించి, దివ్వెలు మోసి, అభిషేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. సుమారు 15 వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నట్లు ఈఓ ఏకాంబరం తెలిపారు. భక్తులకు ఉచిత తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు పర్యవేక్షించారు.



ఆలయంలో భక్తుల రద్దీ